క్లుప్తంగా

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

భువనగిరిటౌన్ : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ మధుసూదన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పలు కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్ అనుసరించి వాహనాలు నడపాలన్నారు. ఎవరైనా సిగ్నల్స్‌ను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రాచకొండ సీపీ చొరవతో ట్రాఫిక్ సిగ్నల్ పునః ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని కాచారం గ్రామంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలోని రైతులకు, హమాలీలకు, సిబ్బందికి యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 17వ వార్డు పరిధిలో చేపట్టిన సీసీరోడ్డు పనులను మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ, ఏఎంసీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, షాదీఖానా చైర్మన్ ఎండీ.కరీం, మాజీ చైర్మన్ ఎండి.ఎజాస్‌పాష, నాయకులు పస్తం గంగరాములు, చింతల సాయిలు, వీరమళ్ల సత్తయ్య, గంట బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

సైనికులపై రూపొందించిన పాటల సీడీ ఆవిష్కరణ



సీడీ ఆవిష్కరిస్తున్న కవులు

ఆత్మకూరు(ఎం): పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతూ దేశ సైనికుల సేవలను కొనియాడుతూ మండలంలోని మోదుబావిగూడెం గ్రామానికి చెందిన చంద్రగిరి ప్రశాంత్ రూపొందించిన పాటల సీడీని మంగళవారం మండలంలోని కప్రాయపల్లిలో కవులు దేవినేని అరవిందరాయుడు, గుమ్మడవెల్లి వెంకన్న అవిష్కరించారు. అనంతరం గ్రామంలో కొవ్వొత్తులతో ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు బొట్టు అబ్బయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కాంబోజు భాను, దేవరపల్లి ప్రవీన్‌రెడ్డి, పంచాయతి కార్యదర్శి సహేష్, కానిస్టేబుల్‌లు ఆంజనేయులు, శరత్ బాబు, కంభంపాటి ప్రశాంత్, లింగాల గోపాల్‌రెడ్డి, యాదగిరి, నూనెముంతల విజయ్, బండ యాదగిరి, మహేష్ పాల్గొన్నారు.

ఎక్కువ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న మాధవిలత

భువనగిరిటౌన్ : జూన్ 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాధవిలత సూచించారు. మంగళవా రం జిల్లా కోర్టులో జిల్లా పోలీసు యంత్రాంగంతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏఎస్పీ రాహుల్ రెడ్డి, చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి, యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

వృద్ధులను విస్మరిస్తే చర్యలు

రాజాపేట : వృద్ధులను విస్మరిస్తే చర్యలు తప్పవని వయోవృద్ధుల సంక్షేమ సంఘం, టాస్క జిల్లా కౌన్సిలర్ రాపోలు రామచంద్రారెడ్డి, బల్ల దామోదర్ అన్నారు. మంగళవారం మండలంలోని రఘునాథపురం, నెమల గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో వయోవృద్ధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధులకు సంబంధించిన చట్టాలను , ఆపద సమయంలో అందించాలిన్న అంశాలను వివరించారు. అనంతరం టాస్క కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిలివేరు బాలరాజు గౌడ్, సంఘం నాయకుడు ధర్మ గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, రాచకొండ స్వామి, గుర్రం సిద్దిరాములు, బింగి సుదర్శన్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

రాజాపేట : బాల్య వివాహాలను అరికట్టాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమణకుమారి అన్నారు. మంగళవారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బూర్గు స్వప్న, పద్మ, దేవిక, భాగ్య, భారతి, చంద్రకళ, కాంత, జ్యోతి, అరుణ, మంజుల, బాలమణి, రజిత తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవనాలు నిర్మించరూ!

- రెండేళ్ల క్రితం నిధులు మంజూరు
- కొత్తగూడెం, సూరారం, ఉత్తటూరులో శిలాఫలకాలకే పరిమితం
- ముందుకురాని కాంట్రాక్టర్లు.. ప్రారంభం కాని పనులు

రామన్నపేట : మండలంలోని కొత్తగూడెం, సూరారం, ఉత్తటూరులో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులు శిలాఫలకాలకే పరిమితమయ్యాయి. పనులు చేయడానికి కాంట్రాక్టర్లు, ప్రజాప్రతినిధులు ముందుకు రాకపోవడంతో నిధులు మంజూరై రెండేళ్లు దాటినా నిర్మాణ పనులు మొదలు పెట్టడం లేదు.

ఒక్కో పంచాయతీ భవనానికి రూ.20 లక్షల నిధులు

మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొమ్మాయిగూడెం, కొత్తగూడెం, బాచుప్పల, బి.తుర్కపల్లి గ్రామపంచాయతీలు 2018లో కొత్తగా ఏర్పడినవి. వీటిలో బాచుప్పల గ్రామంలో రాష్ట్రీయ గ్రామీణ యోజన అభియాన్‌కింద నూతన పంచాయతీ భవనాన్ని నిర్మించారు. కొత్తపంచాయతీలైన కొమ్మాయిగూడెం, కొత్తగూడెం, బి.తుర్కపల్లి తోపాటు పంచాయతీ భవనాలు శిథిలావస్థకు చేరిన నీర్నెముల, సూరారం, ఉత్తటూరు గ్రామాల్లో నూతన భవనాల నిర్మాణానికి 2023–24 ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి ఒక్కో పంచాయతీకి రూ 20లక్షల చొప్పున మంజూరయ్యాయి. నిర్మాణ పనుల కోసం అప్పటి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శిలాఫలకాలకు శంకుస్థాపన చేశారు. కొమ్మాయిగూడెం, నీర్నెముల గ్రామాల్లో మాజీ సర్పంచ్‌ల చొరవతో ఐదునెలల్లోనే నిర్మాణపనులు పూర్తయ్యాయి. 2023 అక్టోబర్ నెలలో ప్రారంభించారు. కాగా బి.తుర్కపల్లిలో చేపట్టిన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం మాత్రమే స్లాబ్ దశకు చేరి ఆగిపోయింది.



ఉత్తటూరులో శిథిలావస్థలో ఉన్న గ్రామ పంచాయతీ భవనం



కొత్తగూడెంలో భవన నిర్మాణం కోసం వేసిన శిలాఫలకం

మూడు గ్రామాల్లో పనులే మొదలు కాలే..

కొత్తగూడెం, సూరారం, ఉత్తటూరు గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవన నిర్మాణపనులు మొదలు కాలేదు. సర్పంచ్‌ల పదవీకాలం దగ్గర పడడం, వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాలు ఇతర పనులకు సంబంధించిన బిల్లులు రాకపోవడంతో ఆయా గ్రామాల సర్పంచ్‌లు జీపీ భవనాల నిర్మాణ పనులు చేయడానికి ఆసక్తి చూపలేదు. కాంట్రాక్టర్లు సైతం ముందుకు రాలేదు. కొత్తగూడెం గ్రామపంచాయతీని అద్దెఇంట్లో, సూరారంలో కమ్యూనిటీ హాలులో, ఉత్తటూరులో పాత పంచాయతీ శిథిల భవనంలో, బి.తుర్కపల్లిలో పాత ప్రాథమిక పాఠశాల భవనంలో నిర్వహిస్తున్నారు. ఆయా భవనాలలో ఎలాంటి వసతులు లేకపోవడంతో అధికారులు, సందర్శకులు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు.

> **త్వరలో పనులు ప్రారంభం**
>
> ఉత్తటూరు గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి స్థానికులు ముందుకు వచ్చారు. త్వరలో నిర్మాణ పనులు మొదలు పెడతాం. మిగిలిన గ్రామాల్లో పనులు చేయడానికి ఎవరూ ఆసక్తి చూపడం లేదు. స్థానికులు, కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం.
>
> – బి. గాలయ్య, పీఆర్ ఏఈ, రామన్నపేట

‘భూ భారతి’తో భూ సమస్యలు పరిష్కారం

రామన్నపేట: భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. భూభారతి చట్టంపై మంగళవారం రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ధరణి మోసాల నుంచి ప్రజలకు విముక్తి కల్పించేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మేధావులు, అధికారులు, రైతుసంఘాల నాయకులతో సమీక్ష నిర్వహించి భూభారతి చట్టాన్ని రూపొందించినట్లు వివరించారు. ప్రభుత్వం త్వరలో గ్రామ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తుందని తెలిపారు.

సాదాబైనామా దరఖాస్తులకు మోక్షం

పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులు భూభారతి చట్టం ద్వారా నెలరోజుల్లో పరిష్కారం అవుతాయని కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. రైతులతో పాటు ప్రభుత్వ భూములకు రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. కిందిస్థాయి రెవెన్యూ అధికారులు తప్పు చేస్తే ఉన్నతాధికారులకు లేదా ల్యాండ్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించే అవకాశం ఉందని చెప్పారు. ప్రభుత్వం అందించే భూధార్ కార్డు ద్వారా రైతుల భూములు, హద్దులకు రక్షణగా ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో ఇంటిస్థలాలకు శాశ్వతకార్డు ఇవ్వడం జరుగుతుందని, సర్వేయర్లను నియమించనున్నట్లు తెలిపారు. చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో మార్కెట్ చైర్మన్ భీమ్లానాయక్ వైస్‌చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, తహసీల్దార్ లాల్‌బహదూర్‌శాస్త్రి, ఎంపీడీఓ యాకుబ్‌నాయక్, డీటీ శైలజ వ్యవసాయాధికారి ఎజాజ్‌అలీఖాన్, సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, ఆర్ఐలు శోభ, రాజేశ్వర్, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి, నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, పూస బాలకిషన్, బత్తుల కృష్ణ, పున్న జగన్మోహన్, జినుకల ప్రభాకర్, గుత్తా నర్సిరెడ్డి, గోదాసు శిరీషా పృథ్వీరాజ్, కడమంచి సంధ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం, చిత్రంలో కలెక్టర్ హనుమంతరావు

బస్సు సర్వీస్ ప్రారంభం

రామన్నపేట : రామన్నపేట నుంచి కక్కిరేణి మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్సు సర్వీస్‌ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొద్దిదూరం ప్రయాణికులతో కలిసి బస్సులో ప్రయాణించారు. అంతకు ముందు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ సి.లాల్‌బహదూర్‌శాస్త్రి, డిప్యూటీ ఆర్ఎం ఎం. భీంరెడ్డి డీఎం శ్రీనాథ్, ఏడీసీ శౌరయ్య, డిపో ఇన్‌చార్జ్ కర్నాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సాగులో ఆధునిక పద్ధతులు అవలంబించాలి



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట: సాగులో ఆధునికి పద్ధతులు అవలంబించాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నా రు. జాతీయ వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి బ్యాంక్ ఆర్థిక సహకారంతో ఎస్అండ్‌టీ సిరి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వరంగల్‌లో ముల్కనూర్ మహిళా సొసైటీ డెయిరీని సందర్శించేందుకు వెళ్తున్న యాదాద్రి డెయిరీ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సభ్యులు ఉన్న బస్సును మంగళవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు క్షేత్ర స్థాయిలో పలు సొసైటీలను సందర్శించడంతో సాంకేతిక మెలకువలు నేర్చుకోవడానికి వీలుంటుందన్నారు. రైతులను విజ్ఞాన యాత్రకు తీసుకువెళ్లిన సిరి స్వచ్ఛంద సేవా సంస్థను అభినందించారు. కార్యక్రమంలో నాబార్డ్ జిల్లా డీడీఎం వినయ్ కుమార్, యాదాద్రి డెయిరీ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపనీ చైర్మన్ కల్లెపెల్లి శ్రీశైలం, డైరెక్టర్ సిద్దులు, దుంబాల వెంకట్‌రెడ్డి, శిఖ ఉపేందర్ తదితరులు ఉన్నారు.

‘ఉపాధి’ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి: ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఉపాధి హామీ క్లస్టర్ ఇంజనీర్ల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ భాషామోని రాజశేఖర్ అన్నారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న సిబ్బంది న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం డీఆర్‌డీఓ నాగిరెడ్డికి వితి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మూడు నెలల నుంచి వేతనాలు అందక సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న ఉద్యోగులకు పే స్కేల్ ఇవ్వడంతో పాటు పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏపీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీలక్ష్మీ, ప్రధాన కార్యదర్శి పరశురాములు, టెక్నికల్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, వెంకటేష్, శ్రీనివాస్, ప్రశాంతి పాల్గొన్నారు.



డీఆర్‌డీఓకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధి హామీ సిబ్బంది

కేసీఆర్ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

అడ్డగూడూరు : రాష్ట్రంలో కేసీఆర్ మాయ మాటలను నమ్మే పరిస్థితిలో జనం లేరని మాజీ ఎంపీ, టీపీసీసీ ప్రచార కార్యదర్శి మధుయాష్కి గౌడ్ అన్నా రు. మంగళవారం మండలంలోని లక్ష్మిదేవికాల్వ, ధర్మారం గ్రామాల్లో జరుగుతున్న కాటమయ్య స్వామి పండుగ వేడుకల్లో ఆయన పాల్గొని పూజలు చేశారు. అనంతంర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ చేయలేని పనులను అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బొమ్మగాని అంజయ్య, లక్ష్మయ్య, పాండు, నాగరాజు, రమేష్, రమేష్, ఆంజనేయులు, బైరెడ్డి సందీప్ రెడ్డి, కప్పల రాజేష్, మారిశెట్టి మల్లేష్, షకీల్, లింగస్వామి, చంటి. మధు , రవి, మహేష్, ఏలేందర్ పాల్గొన్నారు.



లక్ష్మీదేవికాల్వ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్

గురుకులాలను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర



మాట్లాడుతున్న ఆదిమూలం వెంకట్

భువనగిరి: యంగ్ ఇండియా నినాదంతో అన్ని గురుకులాలను ఒకే గొడుగు కిందకు తెచ్చి కార్పొరేట్ శక్తులకు అప్పగించాలని ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ అన్నారు. మంగళవారం పట్టణంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా ఉద్యమ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుడు తనను తాను చైతన్యం చేసుకోవడానికి ఉద్యమ తరగతులు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ప్రభుత్వ విద్య, ప్రభుత్వ పాఠశాలల మనుగడకు టీఎస్ యూటీఎఫ్ బలోపేతం కావడం అవసరమన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడుముక్కెర్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, ఉపాధ్యక్షులు వెంకటాచారి, మమత, కోశాధికారి ముత్యాలు, రాష్ట్ర కమిటీ సభ్యులు మిర్యాల దామోదర్, సీహెచ్ లక్ష్మి, జిల్లా కార్యదర్శులు గోపాల్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, రమణారావు, శ్రీదేవి, రవికుమార్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

మోత్కూరు : మండలంలోని పనకబండ గ్రామానికి చెందిన పొన్నబోయిన సాయితేజ ఇటీవల సైనస్ సమస్యతో బాధపడుతున్నాడు. కాగా మన మోత్కూరు వాట్సాప్ గ్రూపు సభ్యులు రూ.19 వేలు సేకరించి మంగళవారం బాధితుడి తండ్రి కృష్ణకు రూ. 19వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యులు గనగాని నర్సింహ్మ, మార్కెట్ డైరెక్టర్ ఎండీ సమీర్, వాట్సాప్ గ్రూపు ప్రతినిధులు దబ్బెటి సోంబాబు, వెంకన్న, గాదె వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, మొరిగాల శ్రీనివాస్, కోమటి జనార్దన్, కడమంచి రమేష్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని రేణికుంటకు చెందిన బండి మల్లయ్యకు చెందిన గొర్రెలు, మేకలు ఇటీవల పిడుగుపాటుకు గురై మృతి చెందాయి. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశంలు మంగళవారం బండి మల్లయ్యను పరామర్శించి రూ. 50వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు ఉన్నారు.

బోరు మోటర్ ప్రారంభం

బొమ్మలరామారం: మండలంలోని పిల్లిగుండ్ల తండా పరిధిలోని మొండికుంట తండాలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహకారంతో ఏర్పాటు చేసిన బోరు మోటారును మంగళవారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీను నాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోతీ మున్యా, దేవేందర్ నాయక్, నరేందర్, గోవింద్ నాయక్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి గ్రామానికి చెందిన ముద్దగోని మమతకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 56 వేల చెక్కును మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధానకార్యదర్శి తోట శ్రీనివాస్, పట్టణశాఖ అధ్యక్షుడు గొడిసె భూషణ్‌గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుమాండ్ల దానయ్య, అందెల శ్రీనివాస్, పన్నీరు అంజయ్య, తొట్ల నర్సింహ, అందెల రాజు, బందారపు చిన్ననర్సింహ, నవీన్, లింగాల శ్రీనివాస్, కొంతం శ్రీను, మెట్టు రాంరెడ్డి, బింగి అంజయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

మోత్కూరు : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మోత్కూరు రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం తహసీల్దార్ ఎం.ఉపేందర్ పరిశీలించారు. ఆయన వెంట గిర్దవార్ సుమన్, మార్కెట్ కార్యదర్శి కె.ఉమామహేశ్వర్, సూపర్‌వైజర్ అనిల్‌కుమార్ ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేటలో మోత్కూరు ఎఫ్ఎస్‌సీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం తహసీల్దార్ వి. లావణ్య పరిశీలించారు. ఆమె వెంట ఆర్ఐ వెంకటేశ్వర్లు, ఏఈఓ సౌమ్య, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జ్ పెండెం నరహరి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని టంగుటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం తహసీల్దార్ అంజిరెడ్డి పరిశీలించారు. ఆయన వెంట ఏఈఓ అధికారి, కేంద్ర నిర్వాహకులు రాఘవేంద్ర పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ శేషగిరి రావు, ఏఓ పాండురంగచారి పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రైతులకు మంచి నీటి వసతి, టెంట్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. వారి వెంట ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏఈఓ దయాకర్, నిర్వాహకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

యాదగిరిగుట్ట రూరల్: ధాన్యం కొనుగోలులో కేంద్రాల నిర్వాహకులు వేగం పెంచాలని ఆర్డీఓ కృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ సూచించారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో పీఏసీఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వేసవిలో నీటి సౌకర్యం కల్పించాలన్నారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని పరిశీలించి, కాంటా వేసి, లారీల్లో తరలించాలన్నారు. రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు త్వరగా జమయ్యేలా కేంద్రాల ఇన్‌చార్జీలు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వారివెంట పీఏసీఎస్ సీఈఓ భద్రారెడ్డి, బాబు తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

బొమ్మలరామారం: ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాజేష్, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ అన్నారు. మండలంలోని చీకటిమామిడి, జలాల్ పూర్, రామలింగంపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. అనంతరం రైతులకు, హమాలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో తహసీలల్దార్ శ్రీనివాస రావు, డైరెక్టర్లు ముదిగొండ శ్రీనివాస్, బేద్య నాయక్, ఆగయ్య, మర్రి ఆగంరెడ్డి, పోలగొని వెంకటేష్ గౌడ్, రాగుల బల్‌రామ్, పాచ్య నాయక్, రాజన్ నాయక్, జూపల్లి భరత్, గుల్లని మహేష్, సీఈఓ జహేందర్, ప్రభాకర్ రెడ్డి, రాంరెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్: కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ, జిల్లా వ్యవసాయాధికారి



మోత్కూరు : కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ ఉపేందర్



అడ్డగూడూరు: రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్ శేషగిరిరావు, ఏఓ పాండురంగచారి



ఆలేరురూరల్ : ధాన్యం తేమ శాతం చూస్తున్న తహసీల్దార్ అంజిరెడ్డి

అనతికాలంలోనే ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : అనతికాలంలోనే ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను మూట కట్టుకుందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతంతో అధికారపార్టీ నాయకులకు మింగుడు పడడం లేదన్నారు. సభ ముగిసిన కొద్దిసేపటికే మంత్రులు కేసీఆర్‌పై విషం చిమ్ముతూ బురద జల్లే ప్రయత్నం చేశారని ఆరోపించారు. మంత్రులు ప్రత్యారోపణలు చేయడం మానుకుని ఎన్నికల హామీల అమలుపై దృష్టి సారించాలన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ధరణిని విమర్శిస్తూ కొందరు అధికారులు వేదికలపై మాట్లాడం సరికాదన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు జిల్లాకు ఏం చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు పోచబోయిన మల్లేశం, నీల దయాకర్, కమ్మంపాటి శ్రీనివాస్, సాల్వేరు అశోక్, ఎస్‌కే చాంద్, పున్న వెంకటేశం, ఎండీ ఆమేర్, బత్తుల వెంకటేశం, ముత్తయ్య, సంతోష్, శ్రీనివాస్‌రెడ్డి,ఆవుల నరేందర్, ఆవుల శ్రీధర్, లవనం రాము, లింగస్వామి, కర్రె శ్రీను, నోముల లింగస్వామి, కుక్క సాయి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చిరుమర్తి లింగయ్య

వక్ఫ్ చట్ట సవరణపై అవగాహన

తుర్కపల్లి : మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం వక్ఫ్ చట్ట సవరణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చత్రు నాయక్, చాంద్ పాషా, మేకల పాండు, శ్రీనువాస్, ఆకుల రమేష్, చల్మయ్య, వెంకటేష్, కనకయ్య, వేణు, మల్లేశం, నరేష్ పాల్గొన్నారు.
29బిఎన్‌జి27 : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మేడే వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో మేడే వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు బోలగాని సత్యనారాయణ మాట్లాడుతూ మేడే వేడుకలను ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సహాయ కార్యదర్శులు గనబోయిన వెంకటేష్, కూరేళ్ల మచ్చగిరి, గోపగాని రాజు, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, పల్లె శ్రీనివాస్, పుట్ట రమేష్, కౌన్సిల్ సభ్యులు చొప్పరి సత్తయ్య, దుబ్బాక సంజీవ, దాసరి లక్ష్మయ్య, పాపగళ్ల శంకరయ్య, ముదిగొండ బస్వయ్య, శ్రీనివాస్, పురుగుల రవి, ఎస్‌కే మన్సూర్ పాషా పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ముందుండాలి



రెడ్‌క్రాస్ సొసైటీ అందించిన డిష్ బాక్స్‌లతో ఆశా కార్యకర్తలు

చౌటుప్పల్ : స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ముందుండాలి తహసీల్దార్ హరికృష్ణ అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆశా కార్యకర్తలకు డిష్ బాక్స్(వంటపాత్రలు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయమన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ మండల కమిటీ అధ్యక్షుడు ఢిల్లీ శంకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ చింతకింది కాటంరాజు, రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ సభ్యుడు మంచికంటి రమేష్, దాసోజు భిక్షమాచారి, ఢిల్లీ మాధవరెడ్డి, మల్లేష్, సుక్క సుదర్శన్, తిరందాసు మహేష్, చిరందాసు వెంకన్న పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

రాజాపేట : మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ యువజన సంఘం కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మల్యాల భరత్, ఉపాధ్యక్షుడిగా చింతల సాయికుమర్, ప్రధాన కార్యదర్శిగా కూతూరు వినయ్, కార్యదర్శిగా దేవి ప్రశాంత్, కోశాధికారిగా గొల్లపల్లి రాజు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగోకుల కృష్ణ, చింతల కోటయ్య, కూతూరు లింగం పాల్గొన్నారు.

మే 2నుంచి వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరం

ఆలేరురూరల్ : మండలంలోని సారాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మే 2 నుంచి 31 వరకు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిరాజ్, వ్యాయమ ఉపాధ్యాయులు గడసంతల మధుసూదన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 16 ఏళ్ల లోపు బాలబాలికలకు వాలీబాల్ క్రీడలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

పేలిన ఆర్టీసీ బస్సు టైరు.. తప్పిన ప్రమాదం

చౌటుప్పల్ రూరల్ : చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ పరిధిలో గల జాతీయ రహదారిపై మంగళవారం పెను ప్రమాదం తప్పింది. వివరాల ప్రకారం.. నల్లగొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును హైదరాబాదులోని మెకానిక్ షెడ్‌కు తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో దండు మల్కాపురం గ్రామ పరిధిలోకి రాగానే బస్సు ముందు టైరు పేలింది. దీంతో బస్సు అదుపు తప్పి పక్కనే ఉన్న డివైడర్ ఎక్కి అవతలి వైపు వెళ్లింది. ఆ సమయంలో విజయవాడ వైపు వెళ్లే వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. బస్సులో డ్రైవర్ మాత్రమే ఉన్నారు.



డివైడర్ అవతలి వైపు వెళ్లి ఆగిన బస్సు

బెల్లి లలితకు నివాళి



బెల్లి లలిత చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మోత్కూరు : తెలంగాణ ఉద్యమ గాయకురాలు బెల్లి లలిత జయంతిని మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని హైస్కూల్ చౌరస్తా వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్, మత్స్యగిరి, చింత గణేష్, అన్నందాస్ మణికంఠ, కన్నెబోయిన లింగం, మహ్మద్ ఇమ్రాన్, మనోహర్ పాల్గొన్నారు.